# ఫ్లోరిడా యూనివర్సిటీతో వ్యవసాయ వర్సిటీ ఒప్పందం



**అవగాహన ఒప్పంద పత్రాలు చూపుతున్న ఉపకులపతి, యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడా ప్రతినిధి**

**రాజేంద్రనగర్** :నీటి యాజమాన్యం, భూసార సంరక్షణ అంశాలలో పరస్పర సహకారంతో కలిసి పనిచేయాలని అమెరికాకు చెందిన యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడా, తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్ణయించాయి. ఫ్లోరిడా యూనివర్సిటీకి చెందిన డాక్టర్ రమేష్‌రెడ్డి మంగళవారం వ్యవసాయ వర్సిటీని సందర్శించారు. ఈ సందర్భంగా ఉపకులపతి డాక్టర్ ప్రవీణ్‌రావు, రిజిస్ట్రార్ డాక్టర్ సుధీర్‌కుమార్‌తో పాటు ఇతర అధికారులతో సమావేశమై చర్చించారు. సాగునీటి విశ్లేషణ, భూసార పరీక్షలు, మైక్రోబియల్ విశ్లేషణలో ఫ్లోరిడా విశ్వవిద్యాలయం సాంకేతిక సహకారం అందించనుంది. విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ ఇన్‌స్ట్రుమెంట్ సెల్‌ను మరింత పటిష్ఠపరిచి విద్యార్థులతోపాటు రైతులకు ఈ రకమైన సేవలు విస్తరించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు ఉపకులపతి డాక్టర్ ప్రవీణ్‌రావు తెలిపారు. పరిశోధనా సంచాలకులు డాక్టర్ ఆర్. జగదీశ్వర్, డాక్టర్ టి. రమేష్, డాక్టర్ జెల్లా సత్యనారాయణ, డాక్టర్ రాములు పాల్గొన్నారు.